# నామనువు నీమనువు

## —చెట్లూరి సీతారాజేశ్వరరావు

నందికి మెలకువవచ్చింది. సత్రపు అరుగు మీదకి వానజల్లు పడుతోంది. వానకి రోడ్డు పోయే జనం సత్రంలోకి వస్తున్నారు.

నందికి వానచూసి సంతోషమయింది. (ఈ వాన పెరిగి పెరిగి గాలివానయి పోవాలి. చెట్లు పడి ఇళ్ళు కూలిపోతున్నాయి. జనం గోల పెడతారు. గవర్నమెంటు డబ్బు పంచుతుంది. తను కరణం గారి దగ్గర నిలబడి జనాన్ని క్యూలోనించో పెడతాడు. ఇదిచూసి కరణం గారు ఏదో ఉద్యోగం వేయిస్తారు.)

వక్క, సున్నం, తమలపాకులు కలిపితే తాంబూలమవుతుంది. అలాగే పాతికేళ్ళు, మాపిపోయిన బూడిద రంగు ప్యాంటు, నీలం చారల చొక్కా, కొద్దిగా మాసినగుండు, అయిదున్నర అడుగుల పొడుగూ, యాభై కేజీల బరువు

....కలిపితే నంది.

పాపం నంది ఆశించినట్లు వాన పెద్దది కాలేదు. తగ్గిపోయి ఎండవచ్చేసింది. జనం కదిలారు.

ఆగిన జనం ఒక్కసారి పడటంతో రోడ్డు రద్దీ ఎక్కడికి పోవాలో నందికి అర్థం కాలేదు. అయినా బయలుదేరాడు.

కాన్వెంటుకి పోయే చిన్న పిల్లలు ఇద్దరు గొడుగులో వెళుతున్నారు నంది వాళ్ళనిచూసి "వాన తగ్గినా ఇంకా గొడుగెందుకు? ముడి చేయండి" అని చెప్పాడు. వాళ్ళు వినలేదు. నంది గొడుగులాక్కుని ముడిచి వాళ్ళకి ఇచ్చి "టైం అయిపోయింది. పరుగెత్తండి". అని భయపెట్టాడు.

రాజకీయం వాళ్ళకి ఓటర్లు ఎన్నికల సీజను లోనే కనిపిస్తారు. కోసలరాంకి కొడుకు పని వుంటేనే గుర్తువస్తాడు

కోసలరాం పాపమ్మ హోటల్లో అరువు టిఫిన్‌తిని బరువుగా నడుస్తూ రోడ్డుపోయే కొడుకుని చూసి 'నందీ' అని పిలిచాడు.

తండ్రిని చూసి ఆగలేదు. నడకని పరుగు చేశాడు. కోసలరాం వెంబడించాడు. "నీకు పెళ్ళి సంబంధం చూశానురా"

టర్నింగ్‌లో చిన్న రామాలయం ఉంది ఆచార్యులు బయట నిలబడి పులిహోర పసా దం అందరికీ పెడుతున్నాడు. నంది ఆ జనంలో నిలబడి త్రోసుకుంటూ ప్రసాదం అందుకుని, దూరంగా వున్న మెట్లమీద కూర్చుని తినసాగేడు.

కోసలరాం దగ్గరికి పోయి పొడుం పీల్చి "పిల్ల ముత్యం, పగడం ఈడూ జోడూ బాగుంటుంది" అన్నాడు.

"నా పెళ్ళి చెయ్యడానికి నువ్వెవరు?"

"నీతండ్రిని"

కోసలరాం అనలేక పోయాడు. కొడుకుని నిశ్శబ్దంగా చూశాడు. కోసలరాంకి యాభై యేళ్ళ వయసు, ఆరువేల అప్పు వున్నాయి. నంది కాక నలుగురు ఆడ ఒకమగ సంతానం వున్నాయి. పేకాట సరదాగా అలవాటు చేసు కుని వ్యసనంచేసుకున్నాడు. నాలుగు ఎకరాల్ని అనుబంధంగా పెళ్ళాం నగల్ని యాభైరెండు ముక్కలకి సమర్పించి మనిషి మిగిలాడు.

కోసలరాం సంతానం ఆగస్టు 15 జీవాలు. ఇల్లు జ్ఞాపకమొస్తే వస్తారు. లేకపోతే లేదు. ఎవరిదారి వారిది. నంది తండ్రితో పేచీపడి ఇంటికి పోవడం లేదు.


"పుష్కరాలు వస్తున్నాయి. మరల ముహూ ర్తాలుండవు. సాయంత్రం పిల్లనిచూసి తాంబూలాలు పుచ్చుకుందాం".

నంది పులిహోర తినడం అయింది. వేళ్ళు నాకుతున్నాడు

"ఇంతమంచి సంబంధం మళ్ళీ రాదు మీ అమ్మకూడ ఈ సంబంధం చెయ్యాలని మంచి పట్టుదలగా వుంది".

నంది తనకి సంబంధం లేని విషయ మన్నట్టు-ఎటో చూస్తున్నాడు. కోసలరాం విసుగుని దాచుకుని "నేను ఇన్ని చెప్పాను.

ప్రేమించిన వాడికి తనమీద అపనమ్మకం తన శీలంపై అనుమానం అందుకే తన దారి తను చూసుకున్నాడు కుటుంబం అసహ్యించుకుంటోంది. సంఘం చీదరించుకుంటోంది. ఆమె ఎలా జీవించాలి? రోజులు ఎలా గడపాలి? ఏం చేయాలి? ఎలా గడపాలి?



మాట్లాడవేం, ఇంటికిరా అన్నీ మాట్లాడుకుందాం" అడిగాడు.

నంది ముఖం చిట్లించి రోడ్డు ఎక్కాడు.

"ఏ సంగతీ చెప్పవేం?"

ఇదంతా కోసలరాంకి కొడుకుమీద ప్రేమ కాదు. ఎల్లారెడ్డి పేకాటలో నేస్తం! అతడికి ఓ ఏనుగులాంటి కూతురుంది.

ఎల్లారెడ్డికి అల్లుడు కావాలి.

కాండో కూతురుకి కళ్యాణ కళ రావడం లేదు.

మూడువేలు కట్నం ఆశచూపి "అప్పలమ్మ నీ కోడలు" అన్నాడు కోసలరాంతో కోసలరాం ఎగిరి గంతేశాడు. మూడువేలు! కబ్ కి పోయి పెద్దస్టేక్ తో పేకాడుకోవచ్చును. మంచి అవకాశం.

ఎల్లారెడ్డికి వాగ్దానం చేశాడు.

"నా పెళ్ళి నేనే చేసుకుంటాను. నీ కేం సంబంధంలేదు. నువ్వుపోయి పేకాడుకో. నీకు చిప్పేగతి" నంది కోపించాడు.

రోడ్డుమీద పోయేవారు ఆగి తమని చూస్తున్నారు అంతమందిలో కొడుకువల్ల మాట పడటంతో కాలదోషంపటిన ప్రోనోటులా అయిపోయాడు కోసలరాం.

"ఓరి సన్యాసి వెధవా? నన్ను ఎదిరించే మొనగాడివయ్యావురా? ఏం చూసుకునిరా నీ పొగరు? నీకు పిల్లనిచ్చే వెధవ ఎవడ్రా? నీకు పెళ్ళి ఎలాఅవుతుందో చూస్తాను" తిడుతూ ఆగిపోయాడు.

నంది బస్టాండుకి వెళ్ళాడు, అక్కడ నాలుగు బస్సులున్నా నాలుగువందల జనం వున్నారు. మా ప్రజాసేవ చూడండోయ్!" అంటూ ఆర్టీసీబస్సులు తీహాగానిలుచున్నాయి.

అంతమందిలోను పల్లీలు అమ్ముకునే తలుపులు నందిని ఆకర్షించాడు.

వీడి వ్యాపారం రోజురోజుకీ పెరిగిపోతోంది. నేనుకూడ తలుపులుగాడిలా రేపట్నుంచి వేరుశనక్కాయలు అమ్ముకుంటాను. రోజుకి అయిదు రూపాయలయినా మిగలకపోవు. మధ్యమధ్య పుత్తగా కాయలుతినచ్చు. రెండేళ్లలో మూడొందలు మిగులుతాయి. అప్పుడు బజారులో కొట్టు తీసుకుని వేరుశనక్కాయలుతోబాటు బఠానీలు. మరమరాలు. అటుకులుకూడ అమ్ముకోవచ్చు. నన్నుచూసి తలుపులుగాడు ఏడుస్తాడేమో. ఏడ్వనీ.... వ్యాపారం ఎలా చెయ్యాలో, ఎలా పెంచాలో చస్తే చెప్పనువాడికి.

ఈ దేశంలో కొందరికి తినేహక్కు లేకపోవచ్చు. కొందరికి పనిచేసే హక్కు లేక

పోవచ్చు. కాని కలలుగనే హక్కు వుంది. దాన్ని కాదనడం ఎవరి తరమూ కాదు

నంది వూహాజీవి. ఏదో ఏదో చేద్దామనుకుంటాడు. అలా అనుకోవడమే థ్రిల్. ఆశ. వూపిరి.

నంది మూడోఫారం మూడోసారి తప్పి మానేశాడు. సవతితల్లి వాడ్నిగురించి పట్టించుకోలేదు. వాడి అమాయకత్వంచూసి యింటెడు పని అప్పగించేది. అయినా ఆమెకి తృప్తి వుండేదికాదు. నందిని నిత్యం తిట్టిపోసేది. తండ్రికి చెప్పినా ప్రయోజనంలేదు. అందుకే పోట్లాడి యింటినుంచి తప్పుకున్నాడు

అప్పటినుంచి వూరుమ్మడి బ్రతుకయింది. సైకిళ్ళమీద మనుషులను అక్కడికి యిక్కడికి తీసుకుపోవడం. సరుకులు తేవడం యివీ నంది చేసేపనులు ఏ పని ఎవరు చెప్పినా సొంతపనిలా చేస్తాడు. దొంగతనం, దుర్మార్గం లేవు. అందుకే వూళ్ళోవారుకూడ నందిని అభిమానిస్తారు. భోజనం, కాఫీ యిస్తూంటారు. ఏ పని చెప్పినా యింతఇమ్మని అడగడు. ఇచ్చిందిపుచ్చుకుని ఎవరిదగ్గరో దాచుకుంటాడు. అది ఖర్చుపెట్టడు ఎలాంటి పరిస్థితిలోను. తిండి లేకపోతే వస్తుంటాడుకాని, ఓ రూపాయిపెట్టి కొనుక్కుని తినడు.

సత్యభామ బస్సుదిగి చాలాసేపయింది. కాని రిక్షాలులేవు. నడిచిపోదామంటే బరువుగా సూట్‌కేస్.

వరండా అరుగుమీద కూర్చున్న నందిని చూసి "ఏయ్‌కూలీ.... వూర్లోకి వస్తావా ?" అనడిగింది.

కూలీ అన్నందుకు నందికి కోపంవచ్చింది. వూర్లోవాడైతే ఈ పాటికి తిట్టేసును. నందికి స్వచ్ఛమైనతిట్లు చాలవచ్చు. కొత్తమనిషి కనుక ఆగేడు. పైగా అందమైన ఆడకూతురు. తెల్ల కలువలావుంది. గాలికిఎగిరే తెల్లకరివరిచేనులా వుంది.

నంది సూట్‌కేస్ అందుకున్నాడు.

"ఏం యిమ్మంటావ్ ?" సత్యభామనడుస్తూ అడిగింది.

"ఏం యిచ్చినాసరే! ఈ వూరు ఎందుకొచ్చారు."

"ఇక్కడిస్కూలుకి ట్రాన్స్‌ఫర్ అయింది"

నంది మరికొన్ని ప్రశ్నలువేసి "నా పేరు నందిలెండి. ఈ వూరిలో ఎవర్నడిగినా "నా గురించి చెప్పేస్తారు" పరిచయంచేసుకున్నాడు

స్కూలు వచ్చింది. సత్యభామ సూట్‌కేస్ అందుకుని నందికి రూపాయి యిచ్చింది. నంది దాన్ని జేబులో పెట్టుకుని "టీచరుగారూ" అని పిలిచాడు.

సత్యభామ ఆగింది.

"మీకీ వూళ్ళో బంధువులున్నారా?"

"లేరు"

"మరి అద్దె యిల్లు చూడనా. సాయంత్రానికి చూసేస్తాను."

"చూడు సాయంత్రం స్కూలు వదిలే వేళకి యిక్కడికిరా."

**చిట్కా**



గంగులుని ప్రశ్నిస్తున్నారు పోలీసులు. ఎంతకీ నిజం చెప్పడంలేదు.

"ఇన్‌స్పెక్టర్‌గారూ! వీడు ఎంత కొట్టినా నిజం చెప్పటంలేదు".... అన్నాడు హెడ్ కానిస్టేబుల్.

"అయితే వీడికి మూడు తెలుగు సిన్మాలు చూపించండి...." అన్నాడు ఇన్‌స్పెక్టర్ వెంటనే.

"బాబోయ్ నిజం చెప్పేస్తా...." అరిచాడు గంగులు.

—సిహెచ్. భావనారాయణ(గోదావరిఖని)

ఓ కొత్త విషయం కనిపెట్టినవాడిలా నంది వుత్సాహంగా వూర్లోకి బయలుదేరాడు. నంది నడిచే దినపత్రిక లాంటివాడు. కనిపించినవాడి కల్లా "మన వూరు కొత్త పంతులమ్మ వచ్చింది. నన్ను యిల్లు చూడమని చెప్పింది." అని చెప్పసాగేడు.

నంది సాంబయ్య హోటల్‌కి పోయి కూర్చున్నాడు. అది అతడికి వెయిటింగ్‌రూం. నందితో పనిపడ్డవారు. ఆ హోటల్లో బాకబు చేస్తారు. నంది అక్కడివారికి పంతులమ్మ గురించి చెప్పాడు. వాడి అమాయకత్వం తెల్సిన వారు మరికొన్ని చిలిపి ప్రశ్నలుకూడ అడిగారు.

షణ్ముగం వచ్చి 'ఇక్కడున్నావురా.... బ్యాంకుకి పోయి వద్దువుగాని రా.' అని పిలిచాడు. నంది మాట్లాడలేదు. తనని కానట్లు చూశాడు.

"కాఫీ త్రాగావురా?" షణ్ముగం అడిగాడు.


"లేదు."

"సాంబయ్యా.... వీడికి రెండిడ్లీ కాఫీ యివ్వు." షణ్ముగం పురమాయించాడు

అప్పట్నుంచి నంది బిజీ అయిపోయాడు. బ్యాంకుకిపోయి వచ్చాక. మున్సబుగారి గేదెలకి లంకనుంచి పచ్చగడ్డితెచ్చి. రంగమ్మ ధాన్యం ఆడించిపెట్టి. చివర్న త్రిమూర్తులుగారింట్లో కడుపునిండా భోజనం చేస్తూంటగా అద్దె యిల్లు సంగతి గుర్తు వచ్చింది.

భోజనమయ్యాక చకచకా వుప్పుకుని కరణంగారింటికి వెళ్ళాడు. కరణం పట్టే నములుతూ

**అలక్ష్యం** — ఎ.వి.ఎమ్.





## సెభాష్

"ఒరేయ్ బాబు! బాగా చదువుకుని మాస్టారి చేత సెభాష్ అనిపించుకోవాలి...." అన్నాడు తండ్రి పరంధామయ్య కొడుకు ప్రకాష్‌తో.

"మామాస్టారు నిన్నే సెభాష్‌అన్నారు నాన్నా...." గొప్పగా చెప్పాడు ప్రకాష్.

"ఏమని?" అడిగాడు పరంధామయ్య.

"సెభాష్! అందరూ నీలా చదివితే స్కూలుకి త్వరలో నే తాళం వేయాలని...." చెప్పాడు ప్రకాష్.

—డి. ప్రదీప్‌కుమార్ (హనుమకొండ)

అరుగుమీద డెక్కమీద కూర్చుని ఏదో రాసుకుంటున్నాడు. నందిని చూసి 'కూర్చోరా!' అన్నాడు.

నంది అద్దె యిల్లు కావాలని చెప్పాడు. కరణం యింట్లో ఓ వాటా ఖాళీగా వుంది.

"అద్దె యాభై చెప్పు బాబాయ్. టీచరు కదా. నెలనెల జీతం వస్తుంది."

"సరేలేరా....వచ్చి చూసుకోమను అద్దురే నారాయణగారి కాంతమ్మ రోజూ పట్నం పోతోందేరా?"

వాడ్ని వాగించడం సరదా ఆయనకి.

"వుద్యోగం చేస్తోందేమో బాబాయ్!"

"పిచ్చి పీనుగా....వరద గోదావరిలా వున్న ముండ వుద్యోగం ఏం చేస్తుందిరా? మంచం ఎక్కుతుందిగాని." కరణం పచ్చిగా నవ్వాడు.

"అది మాట సంగతి!" నందికి జ్ఞానోదయమైంది.

నంది సాయంత్రందాకా అక్కడ కూర్చుని అవి యివీ వాగి టీ త్రాగి స్కూలుకి వెళ్ళాడు. సత్యభామ టీచర్స్ రూంలో వుంది. నందిని చూసి "ఇల్లు చూశావా?" అడిగింది.

"రండి. వెళదాం."

సత్యభామ అతడి వెంట వచ్చి యిల్లు చూసింది. రెండు గదులు వసారా. పల్లెటూర్లలో అంతకిమించి దొరకవని అడ్వాన్సు యిచ్చి 'గృహప్రవేశం' చేసింది. నందిని పంపి స్కూలునుంచి సూట్‌కేస్ తెప్పించుకుంది.

"మీ సామాను ఎప్పుడు వస్తుంది? రాగానే చెప్పండి. సర్దేస్తాను."

"ఎల్లుండి వస్తుంది. హోటల్ నుంచి క్యారేజీ తెస్తావా?"

"ఈ వూళ్ళో భోజనం దొరకదండి. జగ్గన్నపేట పోవాల. పోనీ మా సాంబయ్య హోటల్లో యిడ్లీ తిని, కాఫీ త్రాగకూడదా? ఇడ్లీ చాల బాగుంటుంది. సాంబారు అమోఘం."

"ప్రొద్దుటి నుంచి భోజనం చెయ్యలేదు."

నంది హోటల్ నుంచి క్యారేజీ తెచ్చాడు. సత్యభామకి సయించలేదు. రెండు ముద్దలుతిని చెయ్యి కడుక్కుంది.

"మిగిలింది ఏ ముష్టివాడికయినా పడెయ్యి" నందికి చెప్పింది.

"ఎందుకండీ. నేను తినేస్తాను."

నంది అరటాకు వేసుకుని వడ్డించుకున్నాడు

సత్యభామ సామాన్లు లారీలో వచ్చాయి. నంది వాటిని యింట్లోకి మోసిసర్దాడు.

రోజులుగడుస్తున్నాయి. నంది ఆమెకి ఆసరాగావున్నాడు. సత్యభామ ఏ పనికీ బజారుకి పోనక్కర్లేదు. అన్నీ నందితెచ్చిపెడతాడు. బయటపనే కాకుండా యింట్లో పనీ చేస్తాడు. నీళ్ళు తోడడం, పొయ్యి వెలిగించడం వగైరా. సత్యభామ పనులు పూర్తిగాచేస్తేగాని అతడు బయటకిపోవడంలేదు.

దిక్కులేనివాడని జాలిపడి సత్యభామ నాలుగూ చూస్తోంది. ఇంట్లోనే భోం చెయ్యమంది. నందికి వస్తువులు తప్పాయి. పూర్వం ఎవరో దయతలచిపెడితేగాని అన్నం దొరికేది కాదు.

నంది సత్యభామ యింట్లోతిని తిరగడం యిద్దర్నీ బాగా ఆకర్షించింది.

వాళ్ళు పెరుమాళ్ళు. అచ్చయనాయుడు.

సత్యభామ యింటి ప్రక్కగా రోడ్డుకి ఆనుకుని ఒక కిళ్ళీబడ్డీవుంది. బడ్డీ ముందు చిన్న పందిరివుంది. అందులో రెండు బెంచీలుంటాయి. కాలక్షేపం కావల్సినజనం అక్కడికి చేరుకుంటారు. అందుకే కిళ్ళీకొట్టు ఎప్పుడూ గోలగా వుంటుంది. రద్దీగావుంటుంది. అది పెరుమాళ్ళుది.





నాణ్యతలోను పనితనంలోను, మన్నికలోను దేనికీ తీసిపోనివిధంగా శ్రేష్ఠమైన భాగాలు అమరిచి అత్యంత సమర్థవంతంగా నిర్మించబడినది.

తయారుచేయువారు:

హేమ్‌సన్ ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ (ప్ర) లిమిటెడ్

బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్. ఫోన్: 42091

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవాలలో వున్న డీలర్లందరివద్ద లభించును.

పెరుమాళ్ళు నల్లగా జీడిగింజలా వుంటాడు. కువైట్ పోయి సంపాదించుకునివచ్చాడు. కాల క్షేపంకోసం కిళ్ళీబడ్డీ పెట్టాడు. ఖరీదైన బట్టలు వేసుకుని, సెంట్లు పూసుకుని జల్సాగా కనిపిస్తాడు.

సత్యభామని చూశాడు.

రోజూచూస్తున్నాడు స్కూలునుంచి వచ్చే టప్పుడు. వెళ్ళేటప్పుడు. ఆమె అందం వుక్కిరి బిక్కిరి చేస్తూంది.

ఎలాగైన పొందాలి.

తన దగ్గర డబ్బుంది. అది కొండంత ధైర్యమిచ్చింది. డబ్బుకి కాని పని అంటూ లేదని అతడి నమ్మకం.

తనే డైరక్టుగాదిగక ఓ రోజున నందిని పిలిచాడు. "పంతులమ్మ ఎలాంటిదేటి?"

"నాకు తెలియదు!"

నందికి మూడ్ బాగాలేదు. అది కనిపెట్టి గోల్డ్‌స్పాట్ కొట్టియిచ్చి, రెండు బిళ్ళలు యిచ్చాడు.

నంది ప్రసన్నుడయ్యాడు.

"పంతులమ్మచేత మనకొట్లో ఖాతా పెట్టించ వయ్యా"

"కిళ్ళీ కొట్లో ఆడాళ్ళకేం వుంటాయి?"

"సోడాలు, కిళ్ళీలు, పళ్ళు, డ్రింకులు.... అయినా మన కొట్లోలేని సరుకుందా?"

"చెబుతాను"

సాయంత్రం సత్యభామ యూనిట్ టెస్ట్ పేపర్లు దిద్దుతుండగా నంది పేపర్లుసర్దుతూ కూర్చుని, కిళ్ళీకొట్టుఖాతా విషయం చెప్పాడు. సత్యభామవద్దంది.

"పెరమాళ్ళుకొట్టు చాల పెద్దదండీ అన్నీ దొరుకుతాయి. మనకి చవగ్గా దొరుకుతాయి"

ఆమె ఆ వూరువచ్చి కొద్ది రోజులే అయినా, ఎవరు ఎలాంటివారో తెలుస్తోంది. పెరుమాళ్ళు తమ రోడ్డుమీద పోతున్నపుడు వచ్చిగా చూస్తాడు. అది గుర్తువచ్చి "అవసరమైతే డబ్బిచ్చి తెచ్చుకుందాంలే" అంది సంభాషణ త్రుంచివేస్తూ.

నంది నిరాశపడ్డాడు. వాడికి ఏదోలా ఖాతా పెట్టించాలని వుంది. కాని ఆమె ఒప్పుకోక పోవడం చిరాకు తెప్పించింది.

"తలపోటుగా వుందినందీ అమృతాంజనం తీసుకురా. డ్రాయర్లో వున్నాయి పైసలు తీసుకో"

నందిలేచాడు. డ్రాయరు దగ్గరకిపోలేదు. వీధిలోకిపోయాడు. అమృతాంజనం తీసుకు వచ్చే వుద్దేశ్యంలేదు.

రాయుడు బస్‌కోసం చూస్తున్నాడు. సిన్మాకి పోదామని కానిరాలేదు. నందినిచూసి "అద్దె సైకిల్ తీసుకురారా.... సిన్మాకి పోదాం" అన్నాడు.

నంది అతడ్ని తీసుకుని సినిమాకిపోయాడు.

సత్యభామకి అంతకంతకి తలపోటు ఎక్కువైంది. నందికోసం ఎదురు చూసిచూసి విసిగిపోయి, పడుకుంది.

నంది ఆ రాత్రి రాలేదు. సినిమా చూసి వచ్చాక రాయుడు అరుగుమీద పడుకున్నాడు.



## గుండు

"ఏమోయ్ గుర్నాధం! ఆ గుండేమిటి? తిరపతి వెళ్ళావా?" అడిగాడు జగన్నాధం:

"లేదోయ్ .. పెద్ద పెళ్ళాం నల్ల వెంట్రుకలు పీకేస్తే చిన్న పెళ్ళాం తెల్ల వెంట్రుకలు పీకేసింది...." చెప్పాడు గుర్నాధం.

—పి. గణేష్‌కుమార్
(సిరిపూర్ కాగజ్‌నగర్)

టీచర్ తనమాట వినదు. గొప్ప శాస్తి చేశాడు. నంది సంతోషించాడు.

మర్నాడు ప్రొద్దుటే వెళ్ళాడు. సత్యభామ కాఫీ పెడుతోంది. "నిన్న ఎక్కడికి పోయావయ్యా?" అడిగింది.

నంది మాట్లాడలేదు. బకెట్ తీసుకుని నీళ్ళు తోడడానికి పోయాడు. నంది హావభావాలు ఆమెకు తెల్సుగనుక మరి మాట్లాడలేదు.

ఆ సాయంత్రం నంది సంతలో కూరలు బేరం చేస్తుండగా అబ్బయనాయుడు పిలిచాడు. "నందీ మేస్టరమ్మ వచ్చాక నీ పని బాగున్నట్టు వుంది. తిండీగ్రాసేనా.....ఇంకేమయినా వుందా?"

"అంటే!" నందికి అర్థం కాలేదు.


"అది నీకు తెలిస్తే నిన్ను రానిస్తుందా? నందీ! మేస్టరమ్మకి ఏ సాయం కావాలన్నా నేమన్నానని చెప్పు. రేపు ఎలక్షనులో మన పార్టీ నెగ్గడం ఖాయం. ఆవిడకి ప్రమోషన్ ఇప్పిస్తాను. నిన్ను స్కూల్లో నైట్ వాచర్‌గా నియించేస్తాను!"

అబ్బయనాయుడు ప్రజాసేవకుడు. కాదు ప్రజానాయకుడు. సత్యభామ ఇంటి ఎదురు మేడ ఆయన ఎం.పి.గా వున్నప్పుడు కట్టాడు. పార్టీ మారడంతో కుర్చీ జారిపోయింది. ప్రస్తుతం నిరుద్యోగపర్వం.

సత్యభామని చూస్తుండగా ఆయనకి ఆమె ఈడు కూతురుందన్న విషయం గుర్తుకురావడం లేదు.

సత్యభామ అందమైనది. అది నిజం. ఉరకలువేస్తున్న జలపాతంలా వుంటుంది. కెన్నెం

వేషం —వేణు





## కళ్ళు ?

తాగుబోతు తా తా రా వు పూటుగా తాగి రోడ్డుమధ్యలో నడుస్తున్నాడు.

"ఏమయ్యా! కళ్ళులేవూ! కార్లూ అవీ వ స్తు న్నా యి. పక్కకి తప్పుకో...." అన్నాడు దారంటపోయే ధర్మయ్య.

"ఏంటయ్యో! కార్లున్నవాళ్ళకి కళ్లుం డవా! వాళ్లే తప్పుకుంటారు...." అంటూ నిర్లక్ష్యంగా వెళ్ళిపోయాడు తాతారావు.

—డి. సత్యలక్ష్మి (భువనగిరి)

రాత్రిలా వుంటుంది.

కేవలం చూ స్తే సరిపోదు ఆమెను. ఇంకా ముందుకు పోవాలనిపిస్తోంది. అందుకే అబ్బయ నాయుడు నందిని కదిపాడు.

నైట్ వాచర్! ఈ ఎర నందిమీద బాగా పనిచేసింది. అ త డు ఎప్పటినుంచో ఏదో విధంగా ఉద్యోగంలో చేరిపోదామనుకుంటు న్నాడు. "బాయిస్ స్కూల్లో వేయిస్తారా? గరల్స్ స్కూల్లోనా!"

"ఎందులోనైనాసరే! నీ యిష్టం"

(నైట్ వాచర్ అంటే రాత్రి ఉద్యోగం. నెలకి రెండు వందలు వస్తాయి. ప గ లు మామూలుగా పనిచేసుకోవచ్చు. ఈ సా రి ఎలక్షనులో నాయుడుగారి పార్టీలో తిరుగుతాను నాయుడుగారు నెగ్గాలమ్మా!)

అబ్బయనాయుడు పకోడీ పొట్లం కొని నందికిచ్చి, "సత్యభామ నన్ను గురించి అడుగుతుందేమిట్రా?" అనడిగాడు.

ఎప్పుడూ అడగలేదు. కాని చెప్పడం కాదోదని, "మీ మేడ బాగుందిటండీ! రోజూ అంటారు నాతో!" అన్నాడు.

అబ్బయనాయుడికి ఉషారు ఎక్కువైంది.

"అప్పుడు నువ్వేమంటావురా?"

"నేను ఏమననండీ!"

"ఓరి చవటా! మనం ఓసారి జిల్లా పరిషత్ ఛయిర్మన్, రెండుసార్లు ఎం.పి.గా చేశామని చెప్పవదూ!"

"చెప్పాలండీ!"

"మేష్టరమ్మ దగ్గర మనగురించి చెబుతూ వుండు?"

"చెప్తాను ఇవాళనుంచి"

"ఆవిడకి ఏ కూరలు యిష్టంరా?"

"టమోటాలండి"

"ఇంకేం! మన పెరట్లో వున్నాయి. కోసి పట్టుకెళ్ళు. నాతో కూడానా!"

నంది తెచ్చిన టమోటాలు చూసి, "ఇన్ని తెచ్చావెందుకయ్యా.... కుళ్ళిపోవూ?" అంది సత్యభామ.

"కొనలేదండీ! నాయుడుగారిచ్చారు" మేడ చూపిస్తూ చెప్పాడు.

అబ్బయనాయుడు వరండాలో ప చా ర్లు చేస్తున్నాడు.

"ఎవరేం యిచ్చినా తేకు" కఠినంగా ఆదే శించింది.

* * *

సాయంత్రమైంది. వర్షాకాలం ఎండ ఇంకా తీక్షణంగానే వుంది. ఉన్నట్లుండి గాలి దుమా రం లేచింది. చెట్లు విపరీతంగా వూగు తున్నాయి. దుమ్ము ఎగురుతోంది. నంది పరు గెత్తుకుంటూ వచ్చాడు.

మాటలు వినిపిస్తున్నాయి. నంది తొంగి చూశాడు. సత్యభామ చంటి పిల్లవాడ్ని ఎత్తు కుని వుంది. ఓ లావుపాటి యువకుడు సిగ రెట్ కాలుస్తూ కుర్చీలో కూర్చున్నాడు. అతడు బిగ్గరగా మాట్లాడుతున్నాడు.

"ఈ రోజు నుంచి పిల్లవాడి బాధ్యత నాకు లేదు. ఏం చేసుకుంటావో నీ ఇష్టం. అది చెబుదామనే వచ్చాను"

"అలా అంటే ఎలా?"

"నన్ను వాగించకు అనవసరంగా. నువ్వు గతంలో ఒకసారి చెప్పావని తీసుకువచ్చాను. లేకపోతే అనాధశరణాలయంలో పడేద్దును"

"తండ్రి వుండగా వీడు అనాధ ఎందు కవుతాడు?"

"ఝాన్సీతో నా పెళ్ళి ఆగిపోతోంది కనుక"







వారి సంభాషణ కుతూహలంగా విన్నాడు నంది.

(ఇంకెవరయి వుంటారు? సత్యభామ టీచర్‌ని ప్రేమించినవాడయి వుంటాడు. పెళ్ళి కాకముందే ఇద్దరికీ సంబంధం వుండి వుంటుంది. పిల్లాడు కలిగాడు. సత్యభామా టీచర్‌కి ఇంతలో ఇక్కడికి ట్రాన్సఫర్ అయి వుంటుంది. పిల్లవాడు ఇప్పటిదాకా ఈయన దగ్గర వున్నాడు మాట. ఇప్పుడు తీసుకువచ్చి ఇచ్చేసింది.'

నంది వెంటనే పెరుమాళ్ళ కిళ్ళీ బడ్డీ దగ్గరకి పోయాడు. పెరుమాళ్లు షోడాలు బిగిస్తున్నాడు.

"పెరుమాళ్ళూ.... ఇది విన్నావా?"

"ఏంటయ్యా"

"సత్యభామా టీచర్‌కి పిల్లాడు"

పెరుమాళ్ళకి తగని వుత్సాహం వచ్చేసింది వేరుశనగ వుండ నంది నోట్లో కుక్కి "అమ్మ నీయమ్మ ... పెళ్ళి కాకుండానే" అడిగాడు.

"పిల్లాడు నాకేం సంబంధం లేదంటున్నాడు వాడు"

"బాగా చెప్పాడు. ఒళ్ళు అప్పగించినపుడు తెలియలేదు దీనికి? ఇలాంటి రకమే అనుకున్నాలే. పైకి ఎంత ఫోజు"

"ఎక్కడా అనకు బాబూ"

నంది రోడు ఎక్కాడు అబ్బాయినాయుడు వరండాలో వాలు కుర్చీలో పడుకున్నాడు.

నందిని రమ్మని చప్పట్లు కొట్టాడు.

"ఏంట్రా కిళ్ళీ కొట్టు వాడితో చెప్పేస్తున్నావ్"

"ఏం లేదండీ"

అబ్బయ నాయుడు యింట్లోకి తొంగిచూసి "ఏమేవ్. నందికి రెండు మినపసున్నివుండలు పట్రా" అని కేకవేశాడు.

నంది తిండి దగ్గర పల్టీ కొడతాడు.

"రారా కూర్చో" ఆయనకూడా తుంగ చాపలో కూర్చున్నాడు నంది మినపసున్ని తినసాగేడు.

"ఏమిట్రా వాడితో అంటున్నావ్?"

"రహస్యమండి బాబూ!"

"అందుకే నా చెవిన వేయరా. నేను ఎక్కడా అనను కదా"

అబ్బయనాయకుడికి చెప్పకపోతే 'నైట్ వాచర్ పోస్టు వేయించదేమో అనిచెప్పేశాడు.

అబ్బయనాయుడిలో ఆనందం. "రకమే రోయ్. నీ కడుపుడక ఎంత చల్లటి కబురు చెప్పావురా!"

"ఎక్కడా అనకండి బాబూ. నాకు మాట వస్తుంది"

"నేనుండగా నీకేం భయంలేదు"



ఎలా ?

"మీ వారు అంత పెద్ద రచయిత ఎలా అయ్యారు?" అడిగింది తాయారు. మంగమ్మని.

"ఏముంది, ఆయన ఉద్యోగమే అలాంటిది.... పోస్టుమాన్ కదా!" చెప్పింది మంగమ్మ.

-ఎన్.పి. శ్రీనివాసరావు(విజయనగరం)

నంది వెళ్ళిపోయాక ఉషారుగా చుట్ట వెలిగించాడు. సత్యభామ విషయంలో యికభయం లేదు.

ముందుకు పోవచ్చు! పతివ్రతేం కాదు.

అబ్బయ నాయుడికి కోకల పిచ్చివుంది. ఎదురుగా గెలవేసి అరటి చెట్టులా సత్యభామ తిరుగుతూండగా మనసు వూరుకోవడంలేదు. ఉద్యోగం చేస్తోంది. ఏదయిన ప్రయత్నం చేస్తే ప్రమాదమని ఇంతదాకా ఆగేడు

ఇప్పుడు ప్రయత్నాలు ప్రారంభించాడు. వూర్లో గోడలమీద, స్కూలు గోడలమీద 'పెళ్ళికాని సత్యభామ' అంటూ రాయించాడు.

సత్యభామ స్కూలుకిపోతూ చూసింది. మనసు చలించిపోయింది. స్కూలుకివెళ్ళింది. టీచరు, స్టూడెంట్లు నవ్వుతున్నారు.

ఈ గోలేమిటి? ఎవరి పనిది?.... ఖిన్నురాలై స్టాఫ్‌రూంలో ఓమూల కూర్చుంది. ముఖానికి పేపరు అడ్డు పెట్టుకుంది.

ఇంతలో హెడ్‌మిస్ట్రెస్ కబురు.

సత్యభామ పోయి విష్ చేసింది.

"నీ ప్రవర్తనకి సంజాయిషీ ఏమిటి? అచ్చువేసిన అతువచ్చని పాంప్లెట్ మీదకు విసిరింది.

అది ఆకాశరామన్న వుత్తరం. సత్యభామ కామక్రీడలు అంటూ అవాకులు చవాకులు రాశాడు.

సత్యభామ ఏడుపును ఆపుకోలేకపోయింది. "నాకేం తెలియదండీ? ఎవరో నన్ను అప్రదిష్టపాలు చేస్తున్నారు".

ఆవిడ కుర్చీలోనుంచి ఎదరకి వచ్చి ఆప్యాయంగా భుజం తట్టింది "కంట్రోల్ యువర్

(Regd. by Govt. ot A.P.)

## విజయ అగ్రికల్చర్ ట్రయినింగ్ కాలేజ్

ఆర్ట్సు కాలేజి, రైల్వేస్టేషన్ దగ్గరలో, వారాసిగూడ, సికింద్రాబాద్-500361.

**Training for Fieldman, Sub Assistant, Garden Supervisor Posts**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖవారిచే Recognise చేయబడిన Agriculture Technical Training complete చేసిన, పైన తెల్పిన ఉద్యోగములను రాష్ట్ర వ్యవసాయ శాఖలో, Zilla Parishad, Panchayath Samithi లో Sugar Factories లో నెలకు Rs. 650/- జీతము పొందగలరు.

7th Pass or 8th Failed/SSC/Inter/Degree Passed or Failed అయిన శిక్షణపొందుటకు అర్హులు. అట్టివారు 6 నెలలు Postal/regular గా గాని శిక్షణపొందవలెను. శిక్షణాకాలములో SC/ST వారికి Rs. 150/- BC/EBC వారికి Rs. 130/- ఇతరులకు Rs. 100/- చొప్పున Stiphends ఇవ్వబడును. శిక్షణా కాలములో కావలసిన Books, Notes ఉచితంగా ఇవ్వబడును.

ఇతర వివరములకు, దరఖాస్తు ఫారము కొరకు Rs. 2/- M.O. ద్వారా లేక స్వయముగా చెల్లించి 10 days లోపుగా పొందగలరు.

PRINCIPAL.



ఎలా ?

"అమ్మడూ! పరీక్షలు ఎలా రాశావ్?" అడిగాడు అవతారం.

"పెన్నుతో రాశా నాన్నా!" చెప్పింది ముద్దుగా అమ్మడు.

—పి. ప్రదీప్‌కుమార్ (హన్మకొండ)

సెల్ఫ్. ఆడది వుద్యోగం చేస్తూ బయటతిరుగుతున్నప్పుడు ఇలాంటి విషమ పరిస్థితులు వస్తాయి. సాటి ఆడదానిగా నీమీద జాలి పడతాను. కాని సంస్థ అధికారిణిగా నాకు కొన్ని బాధ్యతలుంటాయి కదా! ఎక్కడో ఏదో పొరపాటు జరిగి వుంటుంది. దాన్ని సవరించుకో".

సత్యభామ కళ్ళు ఒత్తుకుని "థాంక్యూ" అంది.

"మనసు బాగా లేకుంటే సెలవు పెట్టు రెండ్రోజులు".

సత్యభామ సెలవురాసి ఇంటికి వచ్చింది. మనసంతా చికాకుగా వుంది. మంచం మీద నిర్వేదంగా వాలిపోయింది.

వెక్కి వెక్కి ఏడ్చింది.

తలుపు కొడుతున్నారెవరో. లేచి తీసింది.

"అబ్బయనాయుడు బంగారురంగు సిల్కు లాల్చీ 'ఇంటిమేట్' సువాసనలతో, వుంగరాలు సవరించుకుంటూ నిలబడ్డాడు.

"రండి" మర్యాదగా ఆహ్వానించింది.

వసారాలోని కుర్చీచూపించి, తలుపు దగ్గర నిలబడింది.

"నన్ను చూసేవుంటారు, అబ్బయనాయుడంటారు."

"ఎరుగుదును"

"మీమీద ఎవడోరాతలు రాసాడని, అచ్చు కాగితం వేశాడని తెలిసింది. ఎవరో మీకు తెల్సా?"

"తెలియదండీ"

"ఏవూళ్లో చూసినా మహిళలమీద అత్యాచారాలు ఘోరంగా జరిగిపోతున్నాయి. ఇదంతా చూస్తుంటే మనం వెనక్కిపోతున్నా మనిపిస్తోంది. ఉద్యోగంచేసే ఆడవారు మరీ లోకువైపోయారు!"

గంభీరంగా, గౌరవంగా అన్నాడు.

"నన్ను అలరిపెడితే వారికేం కల్సివస్తుందండీ?"

"తుంటరితనం! తిన్నయింటి వాసాలు లెక్కపెట్టడమంటే యిదే. ఇదంతా చేసినవాడు నందిగాడు"

"నందా?" రిచ్చపడింది.

"వాడు అమాయకం వెధవలావుంటాడు. కానిలుచ్చా. తింగరగా వాగివుంటాడు, అవతలివారు వుపయోగించుకున్నారు. నాతో కూడ అన్నాడు నిన్న. నేను నాలుగుతిట్టి పొమ్మన్నాను."

తను దిక్కులేని వాడని చేరదీసింది. వాడే యింత ఘోరానికి పూనుకుంటాడా? విషం కుమ్మరిస్తాడా?

"టీచర్‌గారూ" నంది లోపలికివచ్చాడు అబ్బయనాయుడ్ని చూసి" మీరూ యిక్కడే వున్నారే" అన్నాడు.

"ఏరా యిలారా... మేష్టరమ్మమీద వూరంతా వెధవ వాగుడువాగి, అల్లరిపెడతావా? నీకేం పొయ్యేకాలంరా?"

"నేనేం చేశానండి"

"ఇంకా ఎదురుచెప్తావా?" ఆవేశంగా లేచి అబ్బయనాయుడు నందిచెంపలు వాయించాడు.

"వదిలేయండి. కొడితేబుద్ధివస్తుందాఏమిటి" వాడి కేకలు వినలేక సత్యభామ జోక్యంచేసుకుంది.

"రాస్కెల్! జాగ్రత్త .... పిచ్చివేషాలు వేశావో పచ్చడిచేస్తాను." మరో రెండు వాయించి అబ్బయనాయుడు కుర్చీలో ఆయాసంగా కూలబడ్డాడు.

"నన్నునమ్మండి టీచరుగారూ... మీగురించి నేనేం అనలేదు. ఇదంతా ఎవరుచేశారో నాకు తెలియదు." నంది ఆమెతో చెప్పుకున్నాడు.

సత్యభామకి అశాంతిగా, అసహనంగా వుంది. "ముందు పో యిక్కడనుంచి.... నువ్వేం చెప్పక్కర్లేదు."

ఆమె కోపానికి నంది నిరుత్తరుడయ్యి వెళ్ళిపోయాడు. అబ్బయనాయుడు ఆమెకు రకరకాలుగా ధైర్యం చెప్పాడు.

"అన్నిటికీ నేనున్నాను మీరుభయపడవద్దు"

కాఫీత్రాగి సెలవుతీసుకున్నాడు.

నంది దేవాలయం అరుగుమీద కూర్చుని వున్నాడు భారంగా. ప్రక్కనే పేకాట సాగుతోంది. ఆటగాళ్ళు నందిని టీతెచ్చిపెట్టమన్నారు నంది కదల్లేదు. అబ్బయనాయుడు కొట్టడం బాధగావుంది. కసిగావుంది, గట్టిగాతిట్టసాగేడు. అయినా కోపం చల్లారలేదు.



ఆ రాత్రి అబ్బయనాయుడు పెరటిదొడ్లోదూరి బత్తాయిచెట్టు, నారింజచెట్టు దులపరించేశాడు. పాదులు నాశనంచేశాడు. పశువులశాలలోని గేదెలనువిప్పి రోడ్డుమీద తోలేశాడు.

ప్రొద్దుట తెల్సింది.... యివన్నీ చేసినవాడు నందని. పాలేర్లని పిలిచి రప్పించాడు. స్థంభానికి కట్టి తోలుకర్ర పుచ్చుకుని వాయించాడు. వూర్లో ఎవరూ వాడికి సాయపడకూడదని, ఉపయోగించుకోకూడదని శాసించాడు.

నంది యిపుడు ఎవరికీ అక్కర్లేదు ఎవరూ పనులు చెప్పరు. నందికి పస్తులు ప్రారంభమయినాయి.

ఊర్లో బ్రతకలేడు. ఊరుదాటిపోలేడు.

అతడు ఎలా బ్రతకాలి?

రోజులు ఎలా గడపాలి?

ఏంచేయాలి? ఎలాచేయాలి!

* * *

సత్యభామకి సెలవులు అవ్వటేలేవు. అందుకని స్కూలుకిపోయి వస్తోంది. కాలీగ్స్ యిదివరకులా మాట్లాడటంలేదు. వారిమాటల్లో శ్లేషలు. గూఢార్థాలు. సత్యభామ పలకరించకపోయినా, వారేవచ్చి మాట్లాడుతున్నారు. సత్యభామ ఏం చేయలేక భరిస్తోంది.

ఓ సాయంత్రం స్కూలునుంచి వచ్చేసరికి పెరుమాళ్ళు గుమ్మందగ్గర తచ్చాడుతున్నాడు.

"మీరు ఆ నాయుడ్ని నమ్మకండి. ఉత్త దొంగముండాకొడుకు మిమ్మల్ని అల్లరిపెట్టినది వాడే. పాపం ఆ పంతుల్ని కొట్టించాడు"

తాళంతీసి పుస్తకాలు డ్రాయరుమీదపడేసి "నాయుడుగారు నన్నెందుకు అల్లరిపెడతారు?" అడిగింది.

"వాడుత్త ముండల ముఠాకోరు. డబ్బుంది గనుక ప్రభ వెల్గుతోంది. మీరు 'ఊ' అనండి, వాడి కీళ్ళు విరిచేస్తాను."

"ఏమిటో.... నాకేం అర్థంకావడంలేదు."

"మీరేం భయపడకండి. నేను వున్నాగా!"

ఎగాదిగా కాంక్షగాచూసి పెరుమాళ్ళు వెళ్ళిపోయాడు. అబ్బయనాయుడు ఆమె యింటి చుట్టూ తిరగడంచూసి తనూ రంగంలోకి వచ్చాడు పెరుమాళ్ళు!

వారంగడిచింది. ఓరోజు బాబుకి అన్నం తినిపిస్తోంది. వాడు రెండుముద్దలుతిని యిక తినలేదు. వాడిచెయ్యి కడిగి బడుకోబెట్టడానికి లోపలకి వెళ్ళింది.

ఆమె తిరిగి అక్కడికి వచ్చేసరికి ఎదురైన దృశ్యం! నంది ఆ నీళ్ళఅన్నం తింటున్నాడు.

ఆమెకి కోపంరాలేదు. జాలేసింది. నంది చాలా పీర్సంగా వున్నాడు. బట్టలు మురికిగా వున్నాయి.

"అన్నం తినలేదా?" అడిగింది.

"పదిరోజులయిందండీ! నాకెవరు పెడతారు? మీకు నామీదే కోపంవచ్చింది. నాకేంతెలియదండీ టీచర్ గారూ. వచ్చినప్పటినుంచినాయుడు పెరుమాళ్ళు మీగురించినన్ను అడుగుతున్నారు"

వీడు అమాయకుడు. వీడ్ని అడ్డంపెట్టుకుని వాళ్ళు నాటకం ఆడుతున్నారేమో? అనిపించిందామెకి.

"లోపలికిరా. అన్నంపెడతాను"

నంది ఆరోజు కడుపునిండా తిన్నాడు.

"మళ్ళీ ఎన్ని రోజులకో అన్నం తినడం?" చెయ్యి కడుక్కుంటూ అన్నాడు.

"పూర్వంలాగే వస్తూండు."

నంది సంతోషంగా తలూపాడు. సత్యభామ బాగా ఆలోచించుకునే అన్నది. నంది అపకారం చెయ్యగలడని ఆమె అనుకోలేకపోయింది.

మర్నాడు స్కూలు పిల్లలను తీసుకుని హైద్రాబాదు ఎక్స్‌కర్షనుకి వెళ్ళవల్సి వచ్చింది సత్యభామ. బాబుని నందికి వదలి వెళ్ళింది.

ఆమె తిరిగి రావడానికి వారం పట్టింది. నంది పిల్లవాడ్ని కంటికి రెప్పలా కాపాడాడు.

"మీకు వుత్తరం వచ్చిందండీ!" నంది యిచ్చాడు.

అది దినమణి రాసినది. చదవగానే నిరాశ వ్యాపించింది. దినమణికూడ తనని అపార్థం చేసుకున్నాడు.

"సత్యా!

నీ గురించి నాలుగు రోజుల క్రితం వచ్చాను. నువ్వు వూర్లో లేవు. మా నాన్న పెళ్ళి గురించి తొందరపెడుతున్నాడు. మాట్లాడదామని వచ్చాను. వూర్లో గోడలు నీ కీర్తి చెప్పాయి. అబ్బయనాయుడుగారు నీ గురించి పూర్తిగా చెప్పారు. నంది అనే వాడ్ని వుంచుకున్నావుట.... పిల్లవాడు కూడాట.... ఛీ.... నీ బ్రతుకుచెడ. నీలాంటి శీలం లేని దానికి మాంగల్యం కట్టలేను. మన పరిచయం మరచిపో.

దినమణి."

ఒక కష్టానికయితే మనిషి చలిస్తాడు. వరుసగా అవే వచ్చి పడుతూంటే నిర్లిప్తత అవరిస్తుంది. "చెర్లకాపురానికి ముప్పేమిటి?"

రోజులు భారంగా గడుస్తున్నాయి. నాయుడు, పెరుమాళ్ళు విడిగా వచ్చి ఆమెకి ధైర్యం చెప్పిపోతున్నారు. సత్యభామ వారిగురించి ఏం పట్టించుకోవడంలేదు.

ఓ రోజున స్కూల్లో లీజర్ పీరియడ్‌లో ఏదో పుస్తకం చదువుకుంటోంది సత్యభామ.




నేటి?

"నేటి బాలలే రేపటి పౌరులు ఈ వాక్యం ఆధారంగా మరో వాక్యం చెప్పు...." అన్నారు టీచర్, గోపీని.

"నేటి బాలలే రేపటి తల్లి దండ్రులు" చెప్పాడు గోపీ.

—కె. వీరాంజనేయులు (మద్రాసు)

కొత్తనవల —ఎవిఎమ్



స్టాఫ్ రూంలో యింకా నలుగురైదుగురున్నారు. పిచ్చాపాటీ చెప్పుకుంటున్నారు.

"ఎవరో వచ్చారమ్మా" జవాను సత్యభామతో చెప్పాడు. ఆమె లేచి వెళ్ళింది.

"ప్రియుడేమో!" వెనకన కంఠాలు నవ్వినాయి.

వరండాలో ఆమె బాబాయి శివభట్టు వున్నాడు ముఖం ధుమ ధుమ లాడిపోతోంది

"ఎప్పుడొచ్చావ్ బాబాయ్?"

"నీ బంధువునని చెప్పుకోవటం నామర్దా తలవంచుకునే రోజు వచ్చింది. ఇంత బరి తెగించి పోతావా? పెళ్ళి కాకుండా పిల్లాడా?"

శివభట్టు కంఠం పెద్దది. గదిలో వున్నవారే కాదు, ప్రక్క గదుల్లోని టీచర్లు, పిల్లలుకూడ తొంగి చూస్తున్నారు.

"ఇంటికిరా బాబాయ్! చెప్తాను అంతా." బిక్కచచ్చి అంది.

"వర్ల గింజలో వుండేది. బియ్యపు గింజ. ఇంకేం చెబుతావు? నీ కాకమ్మ కధలువినే వెర్రి ముండా కొడుకుని కాదు. దినమణి తంత్రి కొడిస్తూ వుత్తరం రాశాడు. మీ నాన్న బ్రతికి వుంటే నీ కీర్తి విని చచ్చిపోను. ఇంకెప్పుడూ మా గుమ్మం ఎక్కక?"

శివభట్టు వెళ్ళిపోయాడు.

సత్యభామ శిలయిపోయింది. స్టాఫ్ రూంలో తనని గురించి నవ్వులు. వెక్కిరింతలు. తల ఎత్తుకోలేకపోయింది.

ఈ పరిస్థితిలో వుద్యోగం చెయ్యలేదు. కాని బ్రతుకుతెరువు వదులుకుని ఎక్కడికోపో లేదు

ప్రేమించిన వాడికి తనమీద అపనమ్మకం. తన శీలంపై అనుమానం. అందుకే తన దారి తను చూసుకున్నాడు. కుటుంబం అసహ్యించుకుంటోంది. సంఘం చీదరించుకుంటోంది

ఆమె ఎలా జీవించాలి?

రోజులు ఎలా గడపాలి?

ఏం చేయాలి? ఎలా చేయాలి?

* * *

విడిగా వుండి తమలో తాము కలహించుకుంటే లాభం లేదని అబ్బయనాయుడు, పెరుమాళ్ళు కలసిపోయారు.

ఇద్దరి వుమ్మడి వాంఛ సత్యభామని పొందడం, ఎలాగయినాసరే అనుభవించడం.

అందుకు పధకం వేసుకున్నారు.

రాత్రి పదకొండు గంటలు. వూరు నిద్ర పోతోంది. వీధి దీపాలు వెలుగుతున్నవి ఆరిపోయాయి. అబ్బయనాయుడు తలుపుకొట్టాడు.

సత్యభామ అప్పుడే పడుకుంది. ఇంకా నిద్ర పట్టలేదు. లేచి తలుపు తీసింది. నాయుడు ఆమెను పట్టుకుని నోరు నొక్కి బండికేసి లాక్కుపోసాగేడు. గుమ్మాల దగ్గర పెరుమాళ్ళు జట్కాతో వున్నాడు సత్యభామ పెనుగులాడుతూ కేకపెట్టింది.

అరుగుమీద నంది పడుకుని వున్నాడు. లేచాడు. అంతా చీకటి. పెనుగులాట విని పిస్తోంది. దగ్గరకెళ్ళాడు. 'టీచర్‌గార్ని ఏదో చేస్తున్నారు' అనిపించింది.

ప్రక్కనే కంకర గుట్టవుంది. నంది విసిరాడు పెరుమాళ్ళ తలకి, అబ్బయనాయుడు గుండెలకి తగిలాయి. ఇంతలో సత్యభామ కేకలకి ప్రక్క ఇళ్ళలో తలుపులు తెరుచుకోసాగేయి.

వాళ్ళు పారిపోయారు.

సత్యభామ మంచం మీద ఏడుస్తూ కూర్చుంది. "ఏడవకండి టీచర్‌గారూ. నేనున్నాను కదా!" అంటున్నాడు నంది.

తన జీవితం ఎంత చులకనయిపోయింది. ప్రతీవాడు తన మీదకి వస్తున్నాడు. కంచెలేని చేను అయింది.


## శ్రీనివాస్ మెమోరియల్ వ్యవసాయ శిక్షణా కేంద్రము

(Regd. by Govt. of A.P.)

Flat No. 9, M.I.G.H. Vidyanagar Main Road, Near SV.ESS College, Hyderabad-5000 44.

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ వారిచే రికగ్నయిజ్ చేయబడిన Agriculture, Accountancy. మరియు Banking Courseలకు విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు మరియు ఇంగ్లీషు మీడియంలలో 5 మాసముల శిక్షణ ఇవ్వబడును పరీక్షలు Board of Technical Education వారిచే అన్ని జిల్లా ముఖ్య కేంద్రములలో నిర్వహింపబడును

7th Pass లేదా SSC/Inter/Degree Pass or Fail అయినవారు Agriculture Lower Grade కు Lower Grade Pass అయినవారు Higher Grade కు అర్హులు.

S.S.C, Pass లేదా Inter, Degree Pass or Fail అయినవారు Accountancy మరియు Banking Course లకు అర్హులు.

Postal విద్యార్థులకు Notes పంపబడును. రెగ్యులర్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు కలవు. ఉదయం మరియు సాయంత్రం తరగతులు కలవు.

Agriculture పరీక్ష పాస్ అయిన పిదప VDO, Field man. Field Assistant లుగ Accountancy మరియు Banking పరీక్షలు పాస్ అయిన పిదప LDAలుగ, జూనియర్ అకౌంటెంట్లుగా వివిధ ప్రైవేటు మరియు పబ్లిక్ సెక్టర్లలో సుమారు Rs. 600/– వేతనముగల ఉద్యోగములు పొందు అవకాశము కలదు.

అప్లికేషను మరియు ప్రాస్పెక్టస్ కొరకు రూ. 3/-లు స్వయముగ లేదా మనియార్డరు ద్వారా చెల్లించి 10 రోజులలో పొందవచ్చును.

ఆఫీసు వేళలు 10 A.M. to 5 P.M.

Class Timings: 9A.M.—11A.M.— & 7P.M. to 9P.M. Accountancy
11 A.M. — 1 P.M. | Agriculture
3 P.M. — 5 P.M. |
5P.M.—7P.M.— Banking

ప్రిన్సిపాల్

## డాక్టర్...డాక్టర్

# పుట్టగానే పాపకి వచ్చు జబ్బులు...

ఆర్. సుజాత. ఒంగోలు,

వెంకటేశ్వర్లు_కడప

పుటినపుడు పాపకి ఏఏ జబ్బులు రావచ్చు. పిల్లలు ఎలా పుడతారు తెలుపగలరు.

★ పుట్టినపుడు పాపకి ఎన్నో రకాల జబ్బులు రావచ్చు. వాటిలో పసిరికలు, కంఠకలకలు, ధనుర్వాతము, వుమ్మనీరు వూపిరితిత్తుల్లో చేరటం మూలాన ఏస్పిరేషన్ న్యూమోనియా అనబడే వూపిరితిత్తుల వాపు, పుట్టుకతో వచ్చే గుండెజబ్బులు, బ్రోంకియోలైటిస్ అనే ఒక రకం వూపిరితిత్తుల జబ్బు, చర్మానికి సంబంధించిన వ్యాధులు, ప్రసవ సమయంలో పరికరాలు అనకతవకలుగా వుపయోగిస్తే మెదడుకిహాని జరగటం, కాళ్ళు చేతులు చచ్చుబడటం ఇలా మొ॥ ముఖ్యమైనవి.

స్త్రీ గర్భవతి అవటానికి పరిపక్వమైన అండము, ఆరోగ్యవంతమైన శుక్రకణం అవసరం. ఆడవారి పొత్తి కడుపులో గర్భాశయానికి రెండువైపులా అండాశయాలుంటాయి. వీటిలో అండము వృద్ధిచెంది 28 రోజుల కొకసారి ముట్టు, ముట్టుకి (బహిష్టు) మధ్య కాలంలో లేదా ముట్టు అవటానికి 14 రోజులు ముందుగా బయటపడుతుంది. దీన్ని 'ఓవ్యులేషన్' అంటారు. అలా బయటపడ్డ అండాన్ని అండవాహకనాళం చివరవున్న దారాల్లాంటిఫింబ్రియా ఆకర్షించి తనలోనికి తీసుకుంటుంది. వీర్యంలోని శుక్రకణం, అండంతో కలిపి పక్వానికొచ్చి పిండంగా తయారవుతుంది.

శుక్రకణంతో కలిసిన అండం అండవాహకనాళం ద్వారా ప్రయాణించి సుమారు 4 రోజుల్లో గర్భాశయం చేరుకుంటుంది. ఖోరియానిక్ గొనాడో ట్రోఫిన్, ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరోన్ అను హార్మోనులవల్ల శిశువు జనించే వరకు గర్భం నిలుస్తుంది.

గర్భిణి 3వ నెలలో మావి (ప్లాసెంటా) వృద్ధిచెంది దాని ద్వారా శిశువుకి తల్లి రక్తంనుండి శరీరపోషణకి కావలసిన ఆహారం ప్రాణవాయువు లభిస్తాయి. ప్రసవించిన గంటలో ఇది యోని ద్వారా బయటపడుతుంది. సామాన్యంగా గర్భధారణ తర్వాత 280 రోజులు శిశువు పెరిగి ప్రసవం జరుగుతుంది. నాభితాడు ద్వారా మావితో సంబంధంవున్న శిశువు వుమ్మనీటిలో తేలుతుంటుంది.

మొదటినెలలో కాళ్ళు చేతులు రెండవ నెలలో ముక్కు, చెవులు, కండ్లు ఏర్పడటం ఆరంభమవుతాయి. మూడవ మాసం నిండేటప్పటికి ఎముకలు, 4 వ నెలలో లింగభేద మేర్పడటం జరుగుతుంది. ఆరవనెలలో తలమీద వెంట్రుకలు పెరుగుతాయి. ఏడవ నెల నిండేసరికి ఒక్కోసారి ప్రాణంతో పుడతారు. ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటే కొందరు బతికిబయటపడతారు. 9వ నెలలో 45 సెం.మీ. పొడవు పెరిగి 2.500 గ్రాము లవరకు బరువు వుంటారు. 10వ నెలలో సంపూర్ణంగా పెరిగి ప్రసవ నొప్పులు వచ్చి వుమ్మనీటిసంచి పగిలి శిశువు బయటపడుతుంది. ప్రసవంలో మూడు దశలుంటాయి. మొదటి దశలో గర్భకోశ ద్వారం విపులీకరిస్తుంది. రెండవ దశలో శిశువు ప్రసవించటం జరుగుతుంది. మూడవదశలో మావి ప్రసవించబడుతుంది. ❋

---

సత్యభామకి ఆ రాత్రి నిద్రపట్టలేదు. ఆలోచనలు ఎడ తెగకుండా. ఏమీ తేలకుండా.

తెల్లవారుజామున ఓ పరిష్కారం లభించింది. పెన్ను. కాగితం అందుకుంది.

"శ్రీ దినమణి గారికి,

నీకు వుత్తరం రాసే అవసరం ఎదురయింది. పొగని చూసి అందరూ నిప్పు వుందని భ్రమపడ్డారు. నేను చెబుతున్నా ఎవరూ వినలేదు. మా అక్కయ్య పిల్లవాడ్ని కని పోయింది. బావ రెండో పెళ్ళికి సిద్ధపడి పిల్లవాడ్ని శరణాలయంలో పడేస్తానన్నాడు. అక్కయ్య మీద ప్రేమతో నేను పిల్లవాడి బాధ్యత తీసుకున్నాను. నిజం ఇది. దీనికి జనం కావల్సినంత రంగు పూశారు. నువ్వూ నమ్మావు. నువ్వు వల్లించే ఆదర్శాలు గాలి బుడగలు. నీ సత్తాతెల్సిపోయింది. ఈ సారి మా వూరు రా. నా భర్తని చూపిస్తాను. అన్నీ వున్నా నువ్వు ఏమీ లేనివాడివి. అతడేం లేకపోయినా అన్నీ వున్నవాడు.

సత్యభామ"

ఉత్తరం కవరులో పెట్టి అంటించింది. అప్పటికి చీకటి తొలగిపోయింది. వేకువ విచ్చుకుంటోంది. తూర్పు తిమిరానికి తిలోదకాలిస్తోంది.

ఇపుడు సత్యభామ మనసు భారంగా లేదు. రేకులు విప్పుతున్న మొగ్గలా. కేరింతలు కొడుతున్న పసిపాపలా స్వచ్ఛంగా వుంది.

స్టవ్ వెలిగించి కాఫీ పెట్టింది. తను త్రాగుతూ సగం నందికి ఇచ్చింది. బాబుకి పాలు పడుతూ 'ఎవర్రా' అనడిగింది నందిని చూపి.

"నందీ" బోసినవ్వులతో పలికాడు.

"బాబాయ్ అని పిలవాలి నువ్వు"

బాబుకి అర్థం కాకపోయినా నవ్వసాగేడు.

"ఏమిటి టీచర్ గారూ?" నంది అడిగాడు.

"టీచర్ని స్కూల్లో. ఇక్కడ బాబుకితల్లిని. మీ కు.... మీ కు.... మీ కు" చెప్పలేకపోయింది సిగ్గుతో.

కాని చేరువై అతడి గుండెల మీద వాలిపోయింది చేదురోజులు తొలగాయన్న ఆశతో.

మొదట నందికి అర్థం కాలేదు. అర్థమైంది పిమ్మట. ❋

---